## లోన్ మరియు ప్రతిపాదన ఒప్పందం

1. ఈ మాస్టర్ ఒప్పందం (ఒప్పందం) రీపేమెంట్ షెడ్యూల్ లో పేర్కొనబడిన స్వంత నివాసం లేదా వ్యాపారం లేదా షెడ్యూల్ లో పేర్కొన్న విధంగా ఏదైనా కలిగి ఉన్న రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత మరియు డీ లాగే ల్యాండెన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ , 2013 కంపెనీల చట్టం నిబంధనల ప్రకారం ఏర్పడిన సంస్థ, దాని నమోదిత కార్యాలయం 20/F, టవర్ A, పెనిన్ సులా బిజినెస్ పార్క్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరెల్, ముంబయి 400 013, ఢిల్లీలో శాఖ కార్యాలయం మధ్యన కుదిరింది. రుణ గ్రహీతగా **మీరు** లేదా మిమ్మల్ని, రుణదాతగా మేము, లేదా మమ్మల్నిగా పేర్కొంటారు. DLL మరియు ఇందులో పేర్కొన్న రుణగ్రహీత ఇక పై ప్రత్యేకంగా **పార్టీ** లేదా సంయుక్తంగా **పార్టీలు**గా పిలవబడుతారు. రుణదాత తన రుణ సేవలను SCO 232, మొదటి అంతస్తు, సెక్టార్ 20, పంచకుల -134 109లో నమోదిత కార్యాలయం కలిగిన ఎస్కార్ట్స్ లిమిటెడ్ కు చెందిన "ఎస్కార్ట్స్ క్రెడిట్" పేరుతో ఋుణ గ్రహీతలకు అందుబాటులో ఉంచారు. ఈ ఒప్పందంలో పేర్కొన్న నియమనిబంధనలకు అనుగుణంగా రుణం అందించాలని మీరు మమ్మల్ని కోరారు. రెండు పార్టీలు కూడా అంగీకరించి సాధారణ నియమ నిబంధనలతో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. రుణదాత విజ్ఞప్తిని మన్నిస్తూ రుణదాత నుంచి రుణం తీసుకునేందుకు రుణదాత సంతకం చేసిన రీపేమెంట్ షెడ్యూల్ (ఇది ఇండికేటివ్ కొటేషన్ కే పరిమితం కాదు) ప్రకారం రెండు పార్టీలు కట్టుబడటం ద్వారా ఇద్దరి మధ్య కాంట్రాక్ట్ ఏర్పడుతుంది. రుణ గ్రహీత సంతకం చేసిన ఈ ఇండికేటివ్ కొటేషన్ లో చూపిన వాణిజ్యపరమైన నిబంధనలు రుణగ్రహీత నుంచి మౌఖిక లేదా లిఖితపూర్వక విజ్ఞప్తి(ప్తులు), అభ్యర్థన(లు) లను బట్టి మార్పుకు గురవచ్చు. వాణిజ్య నిబంధనలు మార్చాలని రుణగ్రహీత ఏదైనా విజ్ఞప్తి(ప్తులు) చేస్తే దానికి సంబంధించిన వాణిజ్య మార్పులను రుణదాత మార్చి దానికి మౌఖికంగా ఆమోదం తీసుకున్న తర్వాత దానిని రీపేమెంట్ షెడ్యూల్ లోచేర్చడం జరుగుతుంది. దరఖాస్తుకే పరిమితం కాకుండా రీపేమెంట్ షెడ్యూల్, ఇండికేటివ్ కొటేషన్ లో ఏదేని డాక్యుమెంట్ లో పొరపాటు చోటుచేసుకుంటే సంబంధిత విషయాల్లో రీపేమెంట్ షెడ్యూల్ లో పేర్కొన్నదే తుది అవుతుంది, ఈ నిభందనకి ఇరు పార్టీలు కట్టుబడి ఉండాలి. ఈ ఒప్పందంలో పేర్కొన్నదానితో సంబంధం లేకుండా రుణ గ్రహీత బాధ్యతలకు సంబంధించి రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు సంయుక్తంగా, అనేకమార్లు రుణదాతకు బాధ్యులై ఉండాలి.

2. రీపేమెంట్ షెడ్యూల్ (**ఫెసిలిటీ**) లో పేర్కొన్న పరిమితి మేరకు (**ప్రారంభ తేదీ**) ప్రార్ంభ తేదీ అంటే ఈ ఫెసిలిటీలో భాగంగ్గా రీపేమెంట్ షెడ్యూల్ లో పేర్కొన్న మేరకు రుణదాత విచక్షణ మేరకు లేదా యాక్సెప్టెన్స్ సర్టిఫికేట్ (దిగువన వివరించినది) కు ముందు రుణమిచ్చేందుకు మేము, అప్పు తీసుకునేందుకు మీరు ఇందుమూలంగా అంగీకరించడం జరిగింది. రీపేమెంట్ షెడ్యూల్ లో వాహనమునకు సంబంధించి ఎటువంటి పరిమితులు లేకుండా అన్ని విడిభాగాలు, అదనపు పరికరాలు, భవిష్యత్ లో చేర్చేవి, రీప్లేస్ మెంట్ చేసే భాగాలు, సాఫ్ట్ వేర్, సర్వీసు మెయింటెన్స్ కాంట్రాక్టుకు సంబంధించిన అన్ని వివరాలు వివరించాము. వాహనము తయారీదారు , వెండర్, డీలర్, రీసెల్లర్ లేదా సరఫరాదారు (**వెండర్**) నుంచి డెలివరీ తీసుకున్న వాహనము అంటే అర్థం అందులోని అన్ని ఈక్విప్ మెంట్లు, మెషీనరీ, టూల్స్, విడిభాగాలు, రుణదాత ఇచ్చిన రుణం(ణాలు) నుంచి భవిష్యత్ లో రుణగ్రహీత కొనుగోలు చేసే అదనపు భాగాలు (భవిష్యత్ లో చేర్చేవి, రీప్లేస్ మెంట్ చేసే భాగాలు, సాఫ్ట్ వేర్, సర్వీసు మెయింటెన్స్, కాంట్రాక్టుకు సంబంధించిన అన్ని వివరాలతో సహా). **యాక్సెప్టెన్స్ సర్టిఫికేట్** అంటే తనకు వాహనము అందినదని, అది సరిగ్గా ఉందని, ఆర్డర్ చేసిన స్పెసిఫికేషన్స్ కు అనుగుణంగా ఉందని రుణగ్రహీత నిర్ధారించడం లేదా వాహనమును ను డెలివరీ తీసుకున్న తర్వాత దాన్ని తనిఖీ చేసే హక్కును సడలించుకొని వాహనమును బేషరతుగా ఒప్పుకుంటూ, దానికి సమ్మతి తెలియజేస్తూ రుణగ్రహీత సంతకం చేసిన ఇండికేటివ్ కొటేషన్ (దిగువన తెలిపినది) అని అర్థం. ఇందులో ఉన్న విషయాలను నిర్ధారించడం మరియు వాటిని ఏ సమయంలోనైనా మార్చే అధికారం రుణదాతకు ఉంది. **ఇండికేటివ్ కొటేషస్ అనగా** రుణగ్రహీత రుణ దరఖాస్తుకు సంబంధించిన వాణిజ్య నిబంధనలు చూపే పత్రం. దీనికి సంబంధించి ఇక్కడ పేర్కొన్న అంశాల్లో పక్షపాత రహితంగా ముందుకు వెళ్లేందుకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వాటిని మీరు అంగీకరించినట్టుగా భావించడం జరుగుతుంది. (a) రీపేమెంట్ షెడ్యూల్ లో పేర్కొనే వాణిజ్యం నిబంధనలకు తుది రూపు ఇచ్చే క్లాజు 1 లో పేర్కొన్న వాణిజ్య నిబంధనలకు రుణగ్రహీత మౌఖికంగా ఆమోదం తెలుపడం (b) రీపేమెంట్ షెడ్యూల్ లేదా అందులో భాగంగా విధించే ప్రాసెసింగ్ ఫీజును రుణదాత లేదా వారి తరపున జరిపే చెల్లింపు మరియు/లేదా రుణదాత లేదా వారి తరపున జరిగే రికవరీ, (c) ఈ ఒప్పందానికి సంబంధించి రికవరీ చేసుకునే స్టాంప్ డ్యూటీ, లీగల్ ఫీజులు మరేదైన ఖర్చులు మరియు/లేదా ఛార్జీలు లేదా తత్సంబంధిత ఖర్చులు. (d) ఈక్విప్ మెంట్ ఇన్వాయిస్(సులు) కు సంబంధించి విధించే ఫిక్స్ డ్ ఛార్జీలు మరియు రుణదాతకు సంబంధించిన సెక్యూరిటీ వడ్డీని ముందుగా ఆమోదం చేస్తూ రికార్డింగ్ చేయడం. (e) క్లాజు 24లో పేర్కొన్న ప్రతిపాదన ఆస్తుల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ట్లు) పై రుణదాత సెక్యూరిటీ వడ్డీ ఆమోదం (f) రీపేమెంట్ షెడ్యూల్ నిబంధనలకనుగుణంగా

ఒకటి లేదా అంత కంటే రీపేమెంట్ ఇన్స్టాల్ మెంట్లు చెల్లించడం. అంతే కాదు ఇండికేటివ్ కొటేషన్ లో రుణగ్రహీత ఆమోదిస్తే దీనికి సంబంధించి పూర్తి మొత్తం లేదా పాక్షికంగా స్టాంప్ డ్యూటీ, లీగల్ ఫీజులు మరియు/లేదా ఇతర ఫీజులు, ఖర్చులు, ఛార్జీలు మరియు/లేదా వెండర్ నుంచి రుణదాత కొనుగోలు చేయడానికి అయ్యే ఖర్చు లేదా అట్టి ఈక్విప్ మెంట్ కొనుగోలుకు అయ్యే ఖర్చు కూడా రుణగ్రహీత రుణగ్రహ రీకవర్ చేసుకుంటారు.

3. ఇండికేట్వ్ కొటేషన్ లేదీ రీపేమెంట్ షెడ్యూల్ లో పేర్కొన్న ఈక్విప్ మెంట్ కొనుగోలుకు, ఈక్విప్ మెంట్ ఇన్సురెన్స్ ప్రీమియం ఫైనాన్సింగ్ మరియు/లేదా రుణగ్రహీత జీవిత, ఆరోగ్యం మరియు/లేదా ఆరోగ్యంగా ఉండేందుకు **(ఉద్దేశం)** ఈ మొత్తాన్ని రుణగ్రహీత ఉపయోగించాలి. ఈ ఫెసలిటీని ఎలా ఉపయోగించారన్నది రుణదాత పరిశీలించడు. ఫెసిలిటీని ఎలా ఉపయోగించారనే దానికి సంబంధించి రుణదాతకు సంతృప్తికలిగంచే రీతిలో తగిన రుజువులను రుణగ్రహీత సొంత ఖర్చులతో చూపాల్సి ఉంటుంది.

4. ఈ ఫెసిలిటీకి సంబందించి అవసరమైన అన్ని పత్రాలు రుణదాతకు అందేంత వరకు, దానిపై రుణగ్రహీత చర్యలు చేపట్టేందుకు రుణదాత ఎటువంటి మొత్తాన్ని రుణగ్రహీతకు ఇవ్వడం జరగదన్నది ఈ పత్రంలో ముందే పేర్కొన్న నిబంధన (పూర్వపు షరతు). ఈ ఒప్పందం అమల్లోకి వచ్చే తేదీన లేదా అంత కంటే ముందే మీరు రుణదాత పేర్కొన్న మేరకు "ప్రాసెసింగ్ ఫీజు" చెల్లించాల్సి ఉంటుంది. ఇట్టి ఫీజు ఎట్టి పరిస్థితుల్లోనూ రీఫండ్ చేయబడదు. ఇండికేటివ్ కొటేషన్ లో రుణగ్రహీత ఆమోదం తెలిపితే, ఏ వెండర్ నుంచైతే రుణగ్రహీత ఈక్విప్ మెంట్ కొనుగోలు చేశారో, లేదా కొనుగోలు చేయాలని భావిస్తున్నారో దానికి సంబంధించిన ప్రాసెసింగ్ ఫీజును అట్టి వెండర్ నుంచి రుణదాత రికవర్ చేసుకుంటారు.

5. ఈ ఫెసిలిటీకి సంబంధించి విధించిన పూర్వపు షరతులన్నీ లేదా అందులో వాటిని పాక్షికంగా పాటిస్తే వాటిని ముందుకు జరపడం లేదా విరమించకోవచ్చు. ఈ ఫెసిలిటీలో భాగంగా ( ఇన్సూరెన్స్ ప్రీమియ ఫైనాన్సింగ్ కోసం, లేదా ఏదైనా ఇతర చెల్లింపులు)జరిపే డిస్ బర్స్ మెంట్లును రుణగ్రహీతకు కాకుండా వెండర్ కే నేరుగా రుణదాత అందజేస్తారు. రుణదాత స్వీయ విచక్షణ మేరకు లేదా విధించిన ఇంకేదైనా షరతులకు రుణగ్రహీత అంగీకరిస్తే అప్పుడు ఆ ఫెసిలిటీ మొత్తాన్ని లేదా అందులో కొంత భాగాన్ని రుణదాతకు డిస్ బర్స్ చేయవచ్చు. ఈ ఫెసిలిటీకి సంబంధించి పైన పేర్కొన్న అడ్వాన్ మొత్తం గానీ లేదా డిస్ బర్స్ చేసిన మొత్తం గానీ అన్ని కూడా "లోన్" లో భాగమే అవుతాయి.

6. ఈ ఫెసిలిటీలో గల డబ్బు మొత్తాన్ని రుణదాత రద్దు చేయవచ్చు (i) ఫెసిలిటీలో భాగం (ఏదైనా ఉంటే) రద్దు చేసినా లేదా ఒప్పందానికి అనుగుణంగా తగ్గించినా (ii) ఒప్పందంలోని నిబంధనల మేరకు రుణాలకు సంబంధించిన ప్రిన్సిపల్ మొత్తం అట్టి రోజున బకాయిపడిన మొత్తం (ఏదైనా ఉంటే) **(అందుబాటు నిబద్ధత)**, లేదా ఫెసిలిటీలో భాగం లేదా, ఆ మొత్తానికి సంబంధించిన పూర్తి గుణింపులో కనీసం 25%(ఇరవై ఐదు శాతం) ను అందుబాటు సమయాన్ని బట్టి 14 వ్యాపార పని దినాల్లో ముందస్తు లిఖితపూర్వక నోటీసు ఇచ్చి రద్దు చేయవచ్చు. ఈ ఒప్పందం కోసం **"వ్యాపార పని దినం"** అంటే భారతదేశంలోని ముంబయిలో బ్యాంకులు తెరిచి ఉండే ఏ రోజైనా (శని, ఆదివారాలు కాకుండా) అని అర్థం. అయితే క్యాన్సిలేషన్ లో పేర్కొన్న తేదీ వచ్చే లోపు లేదా ఆ రోజున రుణదాతకు రుణగ్రహీత చెల్లింపులు జరిపితే అట్టి క్యాన్సిలేషన్ చోటుచేసుకోదు. అలాంటి సందర్భంలో రద్దు చేస్తున్న మొత్తంపై ఒక శాతం (1%) ను క్యాన్సిలేషన్ ఫీజు కింద వసూలు చేయబడుతుంది. అందుబాటు నిబద్ధతకు సంబంధించి మిగిలిన ఉపయోగించని డబ్బు మొత్తం లేదా డ్రా చేయకుండా ఉంచిన డబ్బు మొత్తం అందుబాటు సమయం (అట్టి అందుబాటు సమయాన్ని రుణదాత స్వీయ విచక్షణ మేరకు పొడిగిస్తే తప్ప) ముగిసిన వెంటనే ఆటోమెటిగ్గా రద్దు చేయబడుతుంది. అట్టి ఉపయోగించని మొత్తంపై ఒక శాతం (1%) ను క్యాన్సిలేషన్ ఫీజు వర్తిస్తుంది. అట్టి ఫీజు బకాయిగా మారుతుంది దాన్ని రుణగ్రహీత చెల్లించాల్సి ఉంటుంది.

7. ఇంకేదైనా ఇతర పరిస్తితుల్లో తప్ప ఈ ఒప్పందంలో పేర్కొన్న మేరకు రీపేమెంట్ షెడ్యూల్ లో పేర్కొన్న లోన్, దాని వడ్డీ మొత్తాన్ని రుణగ్రహీత పూర్తిగా చెల్లించాల్సి ఉంటుంది. రీ పే చేసిన మొత్తాన్నిరుణ గ్రహీత తిరిగి అప్పుగా తీసుకోలేరు.

8. కామెన్స్ మెంట్ తేదీ ముగిసిన ఒక (1) సంవత్సరం తర్వాత 14 వ్యాపార పనిదినాలకు ముందు లిఖితపూర్వకంగా నోటీసు ఇచ్చి ఏదేని రీపేమెంట్ తేదీన ఈ ఫెసిలిటీకి సంబంధించి బకాయి పడిన మొత్తాలను పూర్తిగా (పాక్షికంగా కాదు) 4% (నాలుగు శాతం) ప్రీపేమెంట్ ప్రీమియంతో కలిపి రుణగ్రహీత చెల్లించవచ్చు. ఈ ఒప్పందం ప్రకారం డబ్బు మొత్తం చెల్లింపులో మిగిలిన మొత్తానికి సంబంధించి ప్రీపేమెంట్ జరుపుతున్న కారణంగా రుణదాతకు అయ్యే ఖర్చులు, నష్టాలు, వ్యయాలు మరియు దీనికి సంబంధించి అదనంగా అయ్యే ఖర్చును కూడా లేదా ఇంకేదైనా బకాయి ఉంటే అన్ని కూడా ప్రీపేమెంట్ తో కలిపి చెల్లించాల్సి ఉంటుంది. రుణగ్రహీత విజ్ఞప్తి మేరకు రూ.500/- (రూపాయలు ఐదు వందలు మాత్రమే)లను ప్రీపేమెంట్ ఫీజు కోట్ కోసం చెల్లింపు జరిపితే

రుణదాత అట్టి మొత్తానికి ఓ ప్రీపేమెంట్ కోట్ జారీ చేస్తారు. రుణదాత అట్టి మొత్తాన్ని స్వీయ విచక్షణ మేరకు ఒకే దఫాలో రిటర్న్/రీఫండ్ ( అట్టి దానికి సంబంధించిన పన్నులు, ఏవైనా ఉంటే అట్టి వాటిని మినహాయించుకొని)చేయవచ్చు. పైన పేర్కొన్న ఫెసిలిటికీ సంబంధించిన డబ్బు మొత్తంలో అధికంగా భాగంగా చెల్లించిన రూ.500/- (రూపాయలు ఐదు వందలు మాత్రమే) మొత్తం రీఫండ్ చేయడం జరగదు. దానిని మేము మా ఆదాయంగా పరిగణిస్తాం.

9. రీపేమెంట్ షెడ్యుల్ లో పేర్కొన్న వడ్డీ రేటు ప్రకారంగా(**వడ్డీ రేటు**) కామెన్స్ మెంట్ తేదీ నుంచి తుది రీపేమెంట్ తేదీ వరకు రీపేమెంట్ షెడ్యూల్ (**రీపేమెంట్ షెడ్యూల్**) లో పొందుపరిచిన రీపేమెంట్ ఇన్ స్టాల్ మెంట్ సమయానికి రుణం(ణాలు) చెల్లించాల్సి ఉంటుంది. దానికి సంబంధించిన సమాచారాన్ని రుణగ్రహీతకు రుణదాత (ఉత్తరం, ఫ్యాక్స్, ఈ మెయిల్ లేదా ఏదేని ఎలక్ట్రానిక్ విధానంలో) అందజేస్తారు. అందులో చెల్లించాల్సిన **రీపేమెంట్ ఇన్ స్టాల్ మెంట్** , రీపేమెంట్ తేదీలు ఉంటాయి. రీపేమెంట్ ఇన్ స్టాల్ మెంట్ చెల్లించాల్సిన రీపేమెంట్ తేదీలను రీపేమెంట్ షెడ్యూల్ ప్రకారం రుణదాత సంతకం చేసిన 14 వ్యాపార పనిదినాల్లో మీకు తెలియజేయడం జరుగుతుంది. రుణదాత నిర్ధారించిన ప్రకారం చెల్లించాల్సిన రీపేమెంట్ ఇన్ స్టాల్ మెంట్లు చెల్లించాలి అవి నిశ్చయము, అట్టి వాటికి మీరు కట్టుబడి ఉండాల్సిందే. ఇండికేటివ్ కొటేషన్ లో రుణగ్రహీత ఆమోదం తెలిపితే, ఏ వెండర్ నుంచైతే రుణగ్రహీత వాహనమును కొనుగోలు చేశారో, లేదా కొనుగోలు చేయాలని భావిస్తున్నారో దానికి సంబంధించి చెల్లించిన అడ్వాన్స్ మొత్తం (త్తాలు) మరియు/లేదా చెల్లించిన రీపేమెంట్ ఇన్ స్టాల్ మెంట్ (ట్లు)ను అట్టి వెండర్ నుంచి రుణదాత రికవర్ చేసుకుంటారు. **ప్రీ కామెన్స్ మెంట్ వడ్డీ** అంటే రీపేమెంట్ షెడ్యూల్ పై రుణదాత సంతకం చేసిన రోజు నుంచి రీపేమెంట్ షెడ్యూల్ రూపొందించే తేదీ వరకు సంబంధిత నిబంధనలతో రుణం(ణాల)పై విధించే వడ్డీ అని అర్థం. ప్రీ కామెన్స్ మెంట్ వడ్డీ లోన్ సమయంలో రుణగ్రహీత చెల్లించవచ్చు.

10. ఈ ఒప్పందంలో పేర్కొన్న దానితో సంబంధం లేకుండాఊహించని సందర్భాల్లో వడ్డీ రేటును పెంచేందుకు, రీపేమెంట్ షెడ్యూల్ ను మార్చేందుకు మాకు అధికారం ఉంది, దానికి సంబంధించి మీకు 15 రోజుల ముందుగా నోటీసు చేయబడుతుంది. మా విచక్షణ మేరకు తగిన సమయంలో అట్టి మార్పులు చేయగలం.

11. ఈ ఒప్పందంలో భాగంగా మీరు జరిపే చెల్లింపులన్నీ ఎటువంటి పన్నులు లేదా ఆంక్షలు, షరతులు, మినహాయింపులు (లేదా దాచిపెట్టడం)వంటివి లేకుండా స్వతంత్రంగా ఉండాలి మరియు సెట్ ఆఫ్ లో భాగంగా లేదా కౌంటర్ క్లెయిమ్ లేదా ఇంకేదైనా అయి ఉండాలి. . పన్నుల ప్రయోజనాల కోసం ఈ ఒప్పందాన్ని సరిగ్గా చూసుకోవాల్సిన బాధ్యత మీదేననే విషయాన్ని మీరు గుర్తించి అంగీకరించారు.

12. ఏదైనా పరిస్తితులకు అనుగుణంగా ఈ ఒప్పందం చట్టవ్యతిరేకంగా మారి ఈ ఒప్పంద బాధ్యతలను మనం నిర్వర్తించే పరిస్థితి లేనప్పుడు అట్టి ఒప్పందాన్ని రద్దు చేయబడుతుంది. మీరు ఈ సందర్భంలో మిగిలిన డబ్బు మొత్తాన్ని ముందస్తుగా చెల్లించాల్సి ఉంటుంది.

13. రుణదాత సూచించిన మేరకు రుణదాత పేర్కొన్న ముంబయిలోని రుణదాత బ్యాంకు శాఖలో రుణగ్రహీత తాను చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించాల్సి ఉంటుంది. అట్టి చెల్లింపులకు సంబంధించిన మొత్తాలను ఈ ఒప్పందంలో భాగంగా ఒక (1)రోజు ముందు ముంబయి ఆవల ఉండే రుణదాతకు సంబంధించిన బ్యాంకు ఖాతా (లు)లో జమచేయాల్సి ఉంటుంది. మా నుంచి ఆదేశాలు లు వచ్చిన వెంటనే మీరు చెల్లింపులకు సంబంధించి మీ బ్యాంకు(లు) రీపేమెంట్ కు సంబంధించిన సూచనలు చేయాల్సి ఉంటుంది. అట్టి చెల్లింపులకు సంబంధించి ఆటోమేటెడ్ క్లియరింగ్ హౌజులు లేదా ఏదైనా ఎలక్ట్రానిక్ విధనానికి సంబందించిన లేదా సూచనలు చేయాల్సి ఉంటుంది. లేదా సమయానుబద్ధంగా మేము సూచించిన చెల్లింపు విధానాలను కూడా తెలుసుకోవాల్సి ఉంటుంది. చెక్ పేమెంట్ లేదా చెల్లింపునకు సంబంధించిన మొత్తం అందని సందర్భంలో మీరు రూ.500/- (రూపాయలు ఐదు వందలు మాత్రమే) ఫ్లాట్ ఛార్జీని అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. మీరు రుణదాతకు చెందిన బ్యాంకు ఖాతాకు ఎలక్ట్రానిక్ రూపంలో చెల్లించిన చెల్లింపులు మినహాయిస్తే, మీరు ఇతర విధానాల ద్వారా జరిపే చెల్లింపులకు రుణదాతకు చెందిన ఆధీకృత ప్రతినిధి నుంచి ప్రతీ పేమెంట్/ఇన్ స్టాల్ మెంటు కు సంబంధించిన లిఖితపూర్వకమైన రసీదు తీసుకోవాల్సి ఉంటుంది.

14. ఒక వేళ రీపేమెంట్ జరపాల్సిన తేదీ వ్యాపారేతర రోజు అయితే అట్టి తేదీ మరుసటి వ్యాపార పని దినానికి మారుతుంది.

15. రుణదాత తన స్వీయ విచక్షణ మేరకు, ఈ ఒప్పందంలో భాగంగా తమకు బకాయి పడిన చెల్లింపులు ఏమైనా సరైన రీతిలో ఉంటే, రుణగ్రహీత నుంచి అట్టి వాటిని వసూలు చేసుకోవచ్చు.

16. మీరు భాధ్యత వహిస్తూ హామీ ఇస్తున్నారు (i) ఈ ఒప్పందంలో భాగస్వామి అయ్యేందుకు, దాన్ని అమలు చేసేందుకు, అందులో నిబంధనలు పాటించేలా తగిన చర్యలు తీసుకునేందుకు మీకు అధికారం ఉందని (ii) ఆస్తి స్వాధీనతకు సంబంధించి మీరు ఎటువంటి నోటీసు అందుకోలేదని (iii) మీరు ఎటువంటి చట్టాన్ని ( రుణగ్రహీత ఒకవేళ ఇన్

కార్పొరేటెడ్ సంస్థ అయితే, వాటి రాజ్యాంగ పత్రాలు) లేదా ఏదేని ఒప్పందంలో భాగస్వామిగా ఉండి వాటిని దేనిని కూడా ఉల్లంఘించలేదని (iv) మీరు మీ బకాయి పడిన మొత్తాన్ని తీర్చలేక దివాలా తీయలేదని, అలాంటి వాటికి సంబంధించి ఎటువంటి నోటీసులు అందుకోలేదని (v) మీరు అందజేసిన సమాచారం అంతా సవ్యమైనాదని, అందులో ఎటువంటి సమాచారం తప్పుదారి పట్టించే విధంగా లేదని (vi) మీపై ఎటువంటి చట్టపరమైన చర్యలు, సూట్లు, ప్రక్రియలు, లేదా అలాంటి హెచ్చరికలు లేవని (vii) ప్రతిపాదన చేసిన ఆస్తులపై ( మరో చోట నిర్వచించినది) మీకు సంపూర్ణ యాజమాన్య హక్కులున్నాయని, అవన్నీ కూడా ఆంక్షలు లేకుండా ఉన్నాయని, ఆంక్షలు లేకుండా ఉంటాయని, వాటిపై మీకు తప్ప మరెవరకి ఎటువంటి తాత్కాలిక హక్కులు, విశ్వాసం లేదని (viii) (a) ఈక్విప్ మెంట్ (b) ఆర్థిక స్థితిగతులు, ఆస్తులు, రుణాలు, ఏదైనా చర్యలు లేదా షరతుల కారణంగా ( ఆర్థికపరమైనా లేదా ఇంకేదైనా), రుణగ్రహీత వ్యాపారం లేదా అవకాశాలపైన (c) తీసుకున్న మొత్తానికి సంబంధించి రుణదాత నుంచి ఈ ఒప్పందంలో పేర్కొన్న హక్కులు మరియ ఉపశమనాలకు సంబంధించి చెల్లుబాటు లేదా అమలు (మెటిరీయల్ అడ్వర్స్ ఎఫెక్ట్) వంటి ప్రతికూల ప్రభావం చూపే పరిస్థితి లేదని (ix) ప్రభుత్వ సంస్థలకు సంబంధించి మీరు చట్టబద్ధంగా చెల్లించాల్సిన మొత్తాలకు సంబంధించిన బకాయిలు, పన్నులపై డీఫాల్ట్ కాలేదని తెలియ చేస్తారు.

17. సమయానుగతంగా మేము కోరిన రీతిలో మీరు మీ ఆర్థిక స్థితిగతులు, లేదా వ్యాపారం లేదా ఈక్విప్ మెంట్ కు సంబంధించిన సమాచారం మాకు సకాలంలో అందజేస్తారు.

18. మీరు (i) పరికరాన్ని అప్పుగా ఇవ్వడం, అమ్మడం, బదిలి చేయడం, తాకట్టు, ఉప కిరాయి ఇవ్వడం వంటివి చేయరాదు. (ii) ఈక్విప్ మెంట్ పై ఎటువంటి సెక్యూరిటీ వడ్డీ లేదా పొదుపు చేయడం లేదా అలాంటి వంటి వాటికి అనుమతించరాదు, ఏర్పాటు చేయరాదు (iii) ఆ ఈక్విప్ మెంట్ ను ఓ ప్రదేశంలో పెట్టి అట్టి ప్రదేశంలో అది భాగమని చూపరాదు (iv) ఈక్విప్ మెంట్ మార్చడం లేదా సవరించడం వంటివి చేయడం లేదా చేసేందుకు అనుమతించడం వంటివి చేయరాదు మరియు/లేదా (v) రీపేమెంట్ షెడ్యూల్ లో పేర్కొన్న రుణగ్రహీత చిరునామా నుంచి మా ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా ఈక్విప్ మెంట్ ప్రదేశం మార్చడం వంటివి చేయరాదు.

19. మీరు (i) మీకు అధికారం లేదా మీకు వర్తించే చట్టాల ఉల్లంఘన జరిగినా లేదా అట్టి ఉల్లంఘన జరుగుతుందని భావించినా మరియు/లేదా ఏదైనా డీఫాల్ట్ అయ్యే పరిస్థితి తలెత్తినా వెంటనే అట్టి సమాచారాన్ని మీరు మాకు అందజేయాలి,

20. ఈ ఒప్పందం అమల్లో ఉన్నంత కాలం మీరు మీ ప్రతిపాదన ఆస్తిని తిరిగి అమ్ముకోదగిన విధంగా, చక్కగా ఉంచుకోవాలి మరియు అన్ని రిస్క్ లకు సంపూర్ణంగా సమగ్రంగా బీమా చేయించాలి. మీరు అట్టి ఇన్సురెన్స్ ప్రీమియంకు సంబంధించిన సమయబద్ధంగా కట్టే రసీదులు, సంబంధిత పత్రాలను మాకు సకాలంలో అందజేయాలి. ఈ మొత్తంతో సంబంధం లేకుండా ఈ ఒప్పందంలోని క్లాజ్ 3కు అనుగుణంగా మీరు ఇన్సురెన్స్ ప్రీమియం కట్టేందుకు కూడా ఉపయోగించుకోవచ్చు. అంతే కాదు ఈ ప్రతిపాదన ఆస్తిని సమగ్రంగా ఇన్సూరెన్స్ చేయాల్సిన బాధ్యత పూర్తిగా మీపైనే ఉందని మీరు గుర్తించి అంగీకరిస్తున్నారు. దీన్ని పాటించని పరిస్థితిలో లేదా మీరు ఇన్సురెన్స్ తీసుకోవడంలో విఫలమైనా దానిపై మీ అటార్నీగా ఇన్సురెన్స్ చేయించే అధికారం (కాని బాధ్యత కాదు) మాకు ఉంటుంది. అలా చేయడానికయ్యే ఖర్చును మేము డిమాండ్ చేసిన వెంటనే డబ్బు మొత్తాన్ని, దానికి అదనంగా రూ.7500/- (రూపాయలు ఏడు వేల ఐదు వందలు మాత్రమే) మొత్తాన్ని, మేము ఇన్సూరెన్స్ చేసిన ప్రతీ సందర్భంలోనూ మీరు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఫెసిలిటీ మొత్తంలోని ఏదైనా భాగాన్ని మీరు ఇన్సురెన్స్ ప్రీమియం(యంలు) చెల్లించేందుకు ఉపయోగించినట్టు అయితే, అట్టి చెల్లింపులు సంవత్సరానికి పూర్తిగా లేదా పాక్షికంగా లేదా సమయబద్ధంగా లేదా అడ్ హాక్ పద్ధతిగా రీపేమెంట్ షెడ్యూల్ లో పొందుపరిచిన మేరకు రుణగ్రహీత గుర్తించిన ఇన్సూరెన్స్ ఏజెంట్(ట్లు) లేదా ఇంటర్మీడియరీ(రీలు) లేదా థర్డ్ పార్టీ(లు)కు చెల్లింపులు జరిపేందుకు మీరు మమ్మల్ని మార్చడానికి వీల్లేని అటార్నీగా నియమించనట్టుగా తెలియ చేస్తున్నాం . ఇలాంటి సందర్భంలో విజ్ఞప్తితో పాటు ప్రపోజల్ పత్రం(లు)లో రుణగ్రహీత సంతకం కూడా చేయాల్సి ఉంటుంది. దానికి సంబంధించి తలెత్తే డీఫాల్ట్ లో (i) మా స్వీయ విచక్షణ మేరకు అట్టి సంబంధిత ఇన్సురెన్స్ పాలసీ(లు) రద్దు చేసి అట్టి గడువు ముగియని పాలసీ(లు)లకు సంబంధించి అందుకున్న ప్రీమియం రీఫండ్ మొత్తాన్ని ఇందులో ఉన్న క్లాజ్ 15 ప్రీమియం తీసుకోవడం (iii) మా స్వీయ విచక్షణ మేరకు అట్టి ఇన్సురెన్స్ పాలసీ(లు)లను మరొకరి పేరున బదలాయించడం.

21. ఇందులో ఏర్పాటు చేసిన సెక్యూరిటీ వడ్డీ అనేది ఈ ఫెసిలిటీలో భాగంగా అందుకున్న మొత్తాన్ని తిరిగి మాకు పూర్తిగా చెల్లింపు జరిపేంత వరకు అది పూర్తిస్థాయిలో అమలవుతూ ఉంటుంది. మీరు దివాలా తీసినా లేదా ఇంకేదైనా ఊహించనవి జరిగినా అది మీ బాధ్యతపై ప్రభావం చూపదు

మరియు అట్టి భాద్యత నుంచి మీరు వైదొలగలేరు. **సెక్యూరిటీ వడ్డీ** అంటే ఏదైనా మార్టిగేజ్, ప్లెడ్జ్, హైపొతికేషన్, అసైన్ మెంట్, డిపాజిట్ అరేంజ్ మెంట్, ఎంకంబ్రెన్స్, లైన్ (చట్టబద్ధమైనా లేదా మరేదైనా), నెగిటివ్ ప్లెడ్జ్ లేదా లైన్, ప్రిఫరెన్స్, ప్రయారిటీ లేదా సెక్యూరిటీ అరేంజ్ మెంట్ పరిమితులు లేకుండా అది ఏ తరహాదైనా సరే (i) ఏదైనా షరతులతో కూడిన అమ్మకం లేదా టైటిల్, రిటెన్షన్ ఒప్పందం, లేదా ఏదైనా ఫైనాన్సింగ్ లేదా అట్టి స్టేట్ మెంట్ లేదా ఏదైనా రికార్డింగ్ లేదా చట్టబద్ధమైన నోటీసుకు అనుగుణంగా ఫైల్ చేసిన నోటీసు, మరియు పైన పేర్కొన్న వాటిలా అదే ప్రభావం కలిగిన ఏదైనా లీజు (ii) ఏదైనా ఇన్సురెన్స్ కాంట్రాక్ట్ లేదా అట్టి సదుపాయం అందుకునే లబ్దిదారులు.

తిరిగి మార్చడానికి వీల్లేని రీతిలో ఇందు మూలంగా అన్ని పత్రాలు, డీడ్స్, ఇన్స్ట్రుమెంట్స్ లేదా రుణదాతకు సంబంధించి అవసరమనిపించిన వాటిపై (a) దీనికి అనుగుణంగా ఏర్పాటు చేసిన లేదా ఏర్పాటు చేయబోయే సెక్యూరిటీ వడ్డీ రిజిస్ట్రేషన్ సహా దానికే పరిమితం కాకుండా వాహన రిజిస్ట్రేషన్ కు సంబంధించిన అధికారులు లేదా వాటికి అనుగుణంగా వర్తించే చట్టాలకు తనకు బదులుగా, తన పేరుకు బదులుగా ఉండేందుకు, సంతకం, సీల్, అమలు, డెలివరి రుణదాతను రుణగ్రహీత అటార్నీగా నియమిస్తున్నారు. (b) ఈ ఒప్పందంలో భాగంగా అమలు చేయాల్సిన బాధ్యతలు, అమలు, డెలివరీ, పనితీరు (c) ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసిన సెక్యూరిటీ వడ్డీకి సంబంధించి రుణదాతకు సంబంధించి దాఖలు పడిన హక్కుల అమలు కోసం తగిన అధికారాలు (d) రుణగ్రహీతపై ఉన్న బాధ్యతల అమల్లో భాగంగా ప్రతిపాదనహైపొతికేట్ చేసిన ఆస్తులకు సంబంధించి మొత్తంగాకానీ లేదా పాక్షికంగాగానీ అమ్మేందుకు, అట్టి రుణదాతకు సెక్యూరిటీ వడ్డీపై వచ్చే ప్రయోజనాన్ని పూర్తిగా స్థాయిలో పొందేందుకు, తగిన హక్కులు కలిగి ఉండేందుకు, దానికి సంబందించి చట్టబద్ధమైన అటార్నీగా హక్కులు పొందేందుకు. ఇందు మూలంగా రుణదాత ఏదైనా డీడ్, ఇన్స్ ట్రూమెంట్, చర్య లేదా వాటి ప్రత్యామ్నాయం అమలు చేయాలనుకునేదానికి రుణగ్రహీత అర్థం చేసుకొని దానికి అంగీకరిస్తున్నారు.

22. రుణదాత, లేదా వారు నియమించే అటార్నీ, మేనేజర్, ఏజెంట్ లేదా మరే వ్యక్తైనా ఛార్జ్ చేసిన ప్రతిపాదన హైపొతికేట్ ఆస్తులు/చేయబోయే వాటికి సంబంధించి అయ్యే ఖర్చుల నుంచి వారికి పూర్తి మినహాయింపు ఉంటుంది.
23. ఈ ఫెసిలిటీని పరిగణనలోకి తీసుకుంటూ రీపేమెంట్ షెడ్యూల్ లో పేర్కొన్న ఈక్విప్ మెంట్ (హైపోతికేటెడ్ ప్రాపర్టీస్) ను మొదటిగా, ప్రత్యేకమైన, ఫిక్స్ డ్ ఛార్జీతో రుణదాత పేరున ప్రతిపాదన చేస్తున్నారు.
24. మొదటిగా, ప్రత్యేకమైన, ఫిక్స్ డ్ ఛార్జీతో రుణదాత పేరున ప్రతిపాదన చేసేందుకు అవసరమైన అన్ని పత్రాలు, డీడ్స్ పైన మీరు సంతకం చేసి వాటిని అమలు చేయాలి.
25. సెక్యూరిటీ వడ్డీ అమల్లోకి వచ్చిన ఏ సమయంలోనైనా, రుణదాత తన స్వీయ విచక్షణ మేరకు (a) ప్రతిపాదన చేసిన ఆస్తిని మొత్తంగానీ లేదా భాగాలుగా గానీ స్వాధీనం చేసుకునేందుకు (b) రుణగ్రహీత చేస్తున్న వ్యాపారాన్ని నిర్వహించడం లేదా తానే చేపట్టడం లేదా అట్టి వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లేలా చూడటం (c) మరేదైనా ఏర్పాటు చేయడం లేదా రాజీ (d) అసైన్, అమ్మడం, లీజ్, లైసెన్స్, అమ్మడానికి అవకాశాలు కల్పించడం, ప్రతిపాదన చేసిన ఆస్తుల నిర్వహణ లేదా వ్యవహరించడం లేదా వాటిని తొలగించడం (e) అట్టి ప్రతిపాదిత ఆస్తులను తీసుకోవడం, ప్రాసిక్యూట్, ఎన్ ఫోర్స్, డిఫెండ్, లేదా అట్టి చర్యలు, ప్రొసీడింగ్స్ ను నిలుపుదల చేయడం(f) అట్టి ప్రతిపాదిత ఆస్తులకు సంబందించి సరైనవని రుణదాత భావించిన తగిన అధికారాలను ఉపయోగించేందుకు, అట్టి దాని కోసం రిసీవరును నియమించడం లేదా తానే ఉండటం వంటివి రుణదాత చేయవచ్చు. అట్టి నియమితులైన రిసీవర్, రుణదాత ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరిస్తారు. అట్టి రిసీవర్ కు రుణదాత నిర్ణయించే వేతనాన్ని రుణగ్రహీత చెల్లించాల్సి ఉంటుంది. చట్టప్రకారం ఉండే అన్ని హక్కులను రిసీవర్ అమలు చేస్తారు. రుణగ్రహీత, రుణదాతకు రిసీవర్ ఏజెంట్ గా ఉంటారు అట్టి రిసీవర్ తప్పుడు ప్రవర్తనా లేదా నిర్లక్ష్యానికి రుణదాత ఎట్టి బాధ్యతా వహించరు.
26. ప్రతిపాదిత ఆస్తులు, అమ్మకం ద్వారా వచ్చిన మొత్తం, ప్రతిపాదిత ఆస్తుల ద్వారా వచ్చిన ఇన్సురెన్స్ మొత్తం అంతా కూడా రుణదాత ఆస్తులే. రుణదాత ఎప్పుడూ అడిగిన రుణదాతకు సంతృప్తికరమైన రీతిలో ప్రతిపాదిత ఆస్తుల వివరాలు రుణగ్రహీత అందించాల్సి ఉంటుంది.
27. మా పరిభాషలో దిగువ తెలిపిన వాటికే పరిమితం కాకుండా ఏదైనా సంఘటన కారణంగా డీఫాల్ట్ గా తేలితే: (i) చెల్లించాల్సిన మొత్తం, గడువులోగా మీరు ప్రిన్సిపల్ లేదా వడ్డీ చెల్లించకపోయినా (ii) ఈ ఒప్పందానికి సంబంధించిన ఏదైనా రిప్రజెంటేషన్, వారెంటీ, ఒడంబడిక, బాధ్యత లేదా నిబంధనను ఉల్లంఘించినా (iii) మీ లేదా మీ అనుయాయులు చెల్లించాల్సిన మొత్తం బకాయిపడినా (iv) మీరు మీ అప్పులు చెల్లించకలేక దివాలా తీసినట్టుగా భావించడం జరిగినా (v) మీ ఆస్తులు మొత్తంగాగానీ లేదా పాక్షికంగా గానీ అమ్మకానికి లిక్విడేటరును నియమించడం జరిగినా (vi) మీ ఆస్తులకు సంబంధించిన ఇచ్చిన సెక్యూరిటీ అమలు సాధ్యం కాకపోవడం (vii) ఈక్విప్ మెంట్ కు నష్టం కలగడం లేదా పాడైపోవడం లేదా దాన్ని రుణగ్రహీత వదిలివేయడం (viii) మీరు మీ వ్యాపారానికి సంబంధించిన నిర్వహణను పూర్తిగా కానీ లేదా పాక్షికంగా గానీ వదిలివేయడం లేదా అలా ఉద్దేశం ఉందని నోటీసు ఇవ్వడం (ix) ఈ ఒప్పందంలోని బాధ్యతలు నెరవేర్చడం మీకు చట్టవ్యతిరేకం లేదా అక్రమం కావడం (x) ఈ ఒప్పందానికి అనుగుణంగా మీ ఆస్తులకు సంబంధించిన ఇన్సురెన్స్ మెయింటెయిన్ చేయలేకపోవడం (xi) ఏదైనా కారణం చేత ఈ ఒప్పందం చెల్లుబాటు

నిలిచిపోవడం లేదా ఒప్పందానికి కట్టుబడి ఉండలేకపోవడం; లేదా (xii) మెటీరియల్ అడ్వర్స్ ఎఫెక్ట్ చోటుచేసుకోవడం, అట్టి పరిస్థితుల్లో మేము ఇలా చేస్తాం (a) మేము, మీకు ఒక(1) రోజు నోటీసు ఇచ్చి మీరు చెల్లించాల్సిన మొత్తం ఎంతో చెప్పిన తక్షణం కట్టమని చెప్పగలం (b) ప్రతిపాదిత ఆస్తులకు సంబంధించి మేము క్రెడిటర్స్ ప్రాసెస్ మరియు/లేదా హక్కుల అమలు ప్రక్రియ ప్రారంభించగల (c) ఫెసిలిటీకి సంబంధించిన తదుపరి మొత్తాలు డ్రా చేయకుండా సస్పెండ్ చేయడం, ఫెసిలిటికి సంబంధించిన మిగిలిన విత్ డ్రా చేయని మొత్తాన్ని రద్దు చేసినట్టు ప్రకటించగలం (d) కోర్టు జోక్యం లేకుండా మీ దగ్గరకు వచ్చి మీ దగ్గర ఉన్న ప్రతిపాదిత ఆస్తులను స్వాధీనం చేసుకొని అట్టి వాటిని అమ్మడం, అసైన్ చేయడం లేదా బదిలీ చేయడం లేదా వాటిని వదిలించుకోవడం చేసి అట్టి అమ్మకం లేదా వదిలించుకోవడం ద్వారా వచ్చిన మొత్తాన్ని తీసుకోగలం (e) మీకు ఎవరైనా డబ్బు చెల్లించాల్సిన వ్యక్తులు ఉంటే వారిని నేరుగా మాకే చెల్లించమని ఆదేశించగలం (e)బలాత్కారంగా అయినా సరే ఈక్విప్ మెంట్ ను తిరిగి మా ఆధీనంలోకి తీసుకోగలం, లేదా (f) చట్టాలకు అనుగుణంగా వర్తించే ఏదైనా చర్య లేదా నివారణ తీసుకోగలం.

28. ఇంతే కాకుండా ఇండియన్ కాంట్రాక్ట్ చట్టం, 1872, సెక్షన్ 151కి సంబంధం లేకుండా రుణదాత, ఆఫీసర్లు, ఏజెంట్లు, లేదా నామినీల స్వాధీనంలో ఈక్విప్ మెంట్ ఉన్న సమయంలో దానికి అయ్యే యేదైనా నష్టం, డ్యామేజ్, పరిమితి లేదా తరుగుదలకు రుణదాత లేదా వారి ఆఫీసర్లు, ఏజెంట్లు, లేదా నామినీలు ఏ విధంగానూ బాధ్యత వహించరు. అట్టి దానికి సంబంధించిన హక్కులు, అధికారాలు, నివారణను అమలు చేయడం, లేదా చేయకపోవడం, దాని కారణంగా తలెత్తే నష్టం, డ్యామేజ్, పరిమితి లేదా తరుగుదల భారాన్ని రుణగ్రహీత ఖాతాకు జమచేయబడుతుంది.

29. ఏదైనా కారణం చేత డీఫాల్ట్ జరిగినప్పుడు ( రీపేమెంట్ ఇన్ స్టాల్ మెంట్, ఖర్చు సహా, ఛార్జీ, ఒప్పందంలో భాగంగా చెల్లించాల్సిన వ్యయం లేదా మొత్తాన్ని గడువు లోగా చెల్లించడంలో విఫలం కావడం లేదా ఈ ఒప్పందంలోని నియమ నిబంధనలకనుగుణంగా రుణదాత ముందుగా డిమాండ్ చేసినా, లేదా ఏది ముందు అయితే అట్టి దానికి), అట్టి డీఫాల్ట్ మొత్తానికి డీఫాల్ట్ వ్యవధికి సంబంధించి మీరు డీఫాల్ట్ వడ్డీ 30% వార్షిక వడ్డీ రేటు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. డిమాండ్ చేసిన వెంటనే అట్టి డీఫాల్ట్ వడ్డీ రేటును మేము నిర్ణయించిన మేరకు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ అట్టి డిమాండ్ వెంటనే చెల్లించలేని పక్షంలో రీపేమెంట్ షెడ్యూల్ లో పొందుపరిచిన మేరకు తక్షణం వచ్చే తదుపరి రీపేమెంట్ తేదీన చెల్లించాల్సి ఉంటుంది.

30) నిధులకు చెందిన ఇతర ఖర్చు, నష్టము, వ్యయము లేక ఇక్కడ వివరించబడిన కారణముల వలన ఏర్పడిన అప్పుల బాధ్యతను తీసుకుంటూ ఇందు మూలముగా హామీ ఇచ్చుచున్నాను. ఎ) ఋణగ్రహీత షరతులను పాటించక పోవడం వలన ఋణము ఇవ్వక పోయిన కారణము చేత, బి) ఎలాంటి అసంపూర్ణత, ఉల్లంఘున, లేక అభయపత్రములలో, ప్రాతినిధ్య పత్రాలలో దొర్లిన అవాస్తవాలు, ఒడంబడికలు లేదా ఏదైనా విషయము, నిబంధనలు లేదా అభయపత్రాల్ని అసత్యాలుగా, అసంపూర్తిగా లేదా సరికాకపోవుటకు దారితీసిన ఒప్పుదల పత్రములో సంఘటనల చేత; (సి) రుణదాత వసూలు చేసిన లేదా జమ చేయబడిన ఋణ మొత్తము లేదా అందులో భాగం లేదా జమ చేయవలసిన మొత్తము, (డి) ఉల్లంఘున ఘటన జరుగుట లేక కొనసాగబడుట; లేదా ఉల్లంఘున జరుగుటకు సంభవనీయత; లేదా (ఇ) సామగ్రిలో ఏదైనా లోపం కారణంగా రుణదాత పడిన ఇబ్బందికై చేయు క్లెయిము, నష్టము, నష్టమునకు ఇవ్వవలసిన సొమ్ము.

31). ఈ ఒప్పందంలో లేదా మీతో ఉన్న ఏ బాధ్యతకు సంబంధించి ఇతర ఒప్పందాలు లేదా రుణాలపై మేము మీకు విధించిన బాధ్యతను మేము మీకు నిర్దేశించ వచ్చు.

**32)**. ఈ ఒప్పందం ప్రకారం ఏ రుణమైనా ఇచ్చినా, ఇవ్వకపోయినా, రుణగ్రహీత ఈ ఒప్పందానికి సంబంధించి మేము చేసిన వ్యయము మరియు ఖర్చులు అడగ్గానే చెల్లించాల్సి ఉంటుంది.

33). వడ్డీ అంతా (అప్రమేయ వడ్డీతో సహా) రోజువారీ నుండి సంవత్సరానికి 365 రోజులు లేదా లీపు సంవత్సరమైతే 366 రోజులు చొప్పున లెక్కించబడిన మరియు క్యాలెండర్ ప్రకారం గడిచిన రోజుల వాస్తవ సంఖ్య ప్రకారం లెక్కించబడుతుంది. అలా లెక్కించబడిన మొత్తము దగ్గరగా ఉన్న ఒక నిర్దిష్టమైన విలువకు మార్చబడుతుంది. ఋణగ్రహీత యొక్క ఋణ ఖాతాలో స్పష్టమైన నిధుల జమ చేసిన తేదీన ఋణగ్రహీత బ్యాంకు ఎక్కౌంటులో వేయబడుతుంది. ఒకవేళ ఋణ ఒప్పందం ప్రకారం నిర్ణయింపబడిన తేదీకి ముందే జమ అందిన పక్షంలో ఆ మొత్తము ఆ యా తేదీన, (తేదీలు) ఎప్పుడు జమచేయవలసి ఉంది ఉందో అన్న దానితో నిమిత్తము లేకుండా క్రెడిట్ చేయబడును. రుణగ్రహీత యొక్క రుణ ఖాతాలో రుణదాత చేసిన ఎంట్రీలు, రుణగ్రహీత యొక్క బాధ్యతల ఉనికి మరియు విస్తృతికి మొదటి సాక్ష్యం కాగలదు. స్పష్టంగా ఉన్న తప్పులు మినహాయిస్తే తప్ప ఒప్పందం కింద రుణగ్రహీత చెల్లించే ఏదైనా మొత్తానికి రుణదాత జారీ చేసిన ప్రమాణపత్రమే, చివరిది.

34). ఇచ్చట పేర్కొన్న బడిన ఒకటి గాని, ఒకటి కంటే ఎక్కువ కారకములను పరిగణనలోకి తీసుకొని, వాటిని కలుపుకొని కాని పరిమితం కాకుండా రుణగ్రహీతలకు ఋణమిచ్చుట,ఆపద స్థాయి (రిస్క్), రుణగ్రహీతలకు రుణాల వడ్డీ రేట్లు విషయంలో మా నిర్ణయాలు ఒక దాని తర్వాత ఒకటి ఆధారంగా చేయబడతాయి. అవి ఏమిటంటే, దేనికోసమైతే ఋణము ఇవ్వబడుచున్నదో అటువంటి ఆస్తుల రకం ఆర్థికంగా మరియు దాని ఉద్దేశించిన తుది-ఉపయోగం, రుణగ్రహీత ప్రొఫైల్ మరియు తిరిగి చెల్లించే సామర్థ్యం, గత చెల్లింపు చరిత్ర, మరియు ట్రాక్ రికార్డు, నగదు ప్రవాహాలు మరియు ఇతర ఆర్థిక హామీలు, అందుబాటులో ఉన్న భద్రత, క్రెడిట్ మెరుగుదల, స్వాభావిక క్రెడిట్ మరియు డిఫాల్ట్ రిస్క్, నిధుల ఖర్చు, అందుబాటులో ఉన్న ఆర్థిక వసతి, వడ్డీ సబ్సిడీ / అవకలన వడ్డీ లేదా డిస్కౌంట్, ఆపరేటింగ్ / అడ్మినిస్ట్రేషన్ ఖర్చులు, మార్జిన్ మరియు రిస్క్ ప్రీమియం, రుణగ్రహీత యొక్క భౌగోళిక స్థానం, మా పోటీ స్థానాలు మొదలైనవి. పైన పేర్కొన్న సమాచారం రుణగ్రహీత ఇన్-పుట్లు, తనిఖీలు మరియు ధ్రువీకరణలు మరియు ఇతర మూలాల నుండి లేదా స్వతంత్ర మూడవ పార్టీల నుండి అంటే క్రెడిట్ బ్యూరో, మున్నగునవి మాకు అందిన సమాచారం ఆధారంగా ఉంటుంది. క్రెడిట్ అంచనా మా అంతర్గత ఋణ విధానము మరియు దృక్పథం ఆధారంగా ఉంటుంది.

ఋణదాత తమ స్వంత అభీష్టానుసారం, మారే వాస్తవాలు మరియు పరిస్థితులబట్టి మార్పు చేయగల వడ్డీ రేటు నిర్ణయిస్తారు. పర్యవసానంగా ఇద్దరు ఋణగ్రహీతలకు ఒకే ఉత్పత్తికి మరియు కాలపరిమితికి చెందిన వడ్డీ రేటు సమానంగా ఒకేలా ఉండవచ్చు లేదా వేరుగాఉండవచ్చు. . రుణగ్రహీతకు సంతకం చేసిన ఒప్పందం యొక్క కాపీని అందించడం ద్వారా వార్షిక రేటును వెల్లడిస్తారు. రుణగ్రహీతలకు లభించే ఆర్థిక ఉత్పత్తుల యొక్క సహాయక ఎంపిక మరియు ఆర్థిక సేవా ప్రదాతల ఎంపికతో ఈ మార్కెట్ విభాగంలోని పోటీ ఒత్తిళ్లు రుణగ్రహీతలకు అధిక వడ్డీ రేటును వసూలు చేయకుండా సహజ రక్షణగా ఉపయోగపడతాయి. రుణగ్రహీత రుణాలపై చార్జ్ చెయ్యబడే వడ్డీ రేట్లు రుసుము మరియుఅందులోని ప్రమాదపు స్థాయినిwww.dllgroup.com/in లో ప్రచురించడం మరియు ఎప్పటికప్పుడు నవీకరించడం మరియు సవరించబడే నష్టాల క్రమాన్ని చదివి అర్థం చేసుకున్న తరువాతే వాటిని అంగీకరించుకున్నాను.

35). మీరు ఈ ఒప్పందం ప్రకారం మీ హక్కుల లేదా బాధ్యతలకు సంబందించిన కొన్ని వివరాలను లేదా అన్నీ వివరాలను అప్పగించుట, నవీకరించుట మరియు బదిలీ చేయుట చెయ్యకూడదు. ఈ ఒప్పందం ప్రకారం మేము మీ సమ్మతి లేకుండా మన హక్కుల లేదా బాధ్యతలకు సంబందించిన కొన్ని వివరాలను లేదా అన్నీ వివరాలను అప్పగించుట, నవీకరించుట మరియు బదిలీ చేయుట చెయ్యవచ్చును..

36). www.dllgroup.com/in లో ప్రచురించబడిన DLL గోప్యతా ప్రకటనను మీరు చదివి అర్థం చేసుకున్నారని మరియు అది ఎప్పటికప్పుడు నవీకరించటానికి మరియు సవరించటానికి మీరు అంగీకరిస్తున్నారు.

37). DLL వారి అప్పులిచ్చుట, ఆర్థిక సాయం, లీజింగ్ వ్యాపారంలో భాగంగా మీ విషయాలకు సంబంధించిన సమాచారమును మేము సేకరిస్తాము, వాడుక చేస్తాము, హేండిల్ చేస్తాము, (మీ గురించిన సమాచారమునకు పరిమితము కాకుండా, ఈ ఒప్పందం లేక మీరు మా వద్దనుంచి అనుభవించిన/అనుభవించబోతున్న ఇతర క్రెడిట్ సదుపాయం, ఒప్పందానికి సంబంధించి ఊహించుకున్న/ఊహించుకోబోతున్న నిబద్ధతలు, ఒప్పందం క్రింద ఏవైనా ఉల్లంఘనలు చేసినట్లైనచో, ఋణగ్రహీత యొక్క వేలి ముద్రలు, కంటిపొర మరియు కనుగ్రుడ్డుకు సంబంధించిన బయోమెట్రిక్ వ్యక్తిగత సున్నిత దత్తాంశము కలుపుకొని) నిలవ ఉంచుతాము, వ్యాపింపజేస్తాము. మీకు సంబంధించిన సమాచారమును ఔట్ సోర్సుడు సర్వీసు ప్రొవైడర్లను కలుపుకొని మూడవ పార్టీలు; డి లేగ్ లేండెన్ ఇంటర్నేషనల్ బి.వి. మరియు వారి అనుబంధ మరియు అమోదిత సంస్థలు, రాబోబ్యాంకు గ్రూప్ ఆఫ్ కంపెనీలు (సామూహికంగా DLL అనబడేది); క్రెడిట్ వ్యాపారము, సెంట్రల్ కె.వై.సి.రిజిస్ట్రీ (లు), ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంకురప్టసీ కోడు, 2016 కు అవసరమైన సమాచారము; వ్యాపార మరియు విక్రేత భాగస్వాములు; ఎవరైనా ప్రభుత్వ అధికారవర్గం; మా ఆడిటర్లు లేక న్యాయ సలహాదార్లు; న్యాయస్థానాలు, పోలీసు, భారతదేశంలోపల మరియు వెలుపలనున్న రెగ్యులేటరీ బాడీలు మరియు ఏజెన్సీలు, మరియు సమాచారము ప్రోసెస్సింగు కొరకు లేక DLL వారు ఎలా అనుకుంటే అలా చేయుటకు అధికారమున్నది. ఎవరేనా సర్వీసు ప్రొవైడరుకు మా ఎలెక్ట్రానిక్ 'నో యువర్ కస్టమర్ ("e-KYC) నుంచి ఎలెక్ట్రానిక్/డిజిటల్ సంతకమును ("eSign"), డిజిటల్ సంతకపు ప్రమాణపత్రం (Digital signature certificate DSC) కే పరిమితం కాకుండా, దరఖాస్తు ఫార్మ్, కీ జెనెరేషన్, సర్టిఫికేట్ ఇస్స్యూయెన్స్, సిగ్నేచర్ క్రియేషన్, కీ డిస్ట్రక్షన్, ఆధార్ e-KYC ఆథెంటికేషన్ రెస్పాన్సు, DSC అప్లికేషన్ ఫార్మ్ సమర్పణ మరియు ప్రతీ eSignకు సంతకం క్రియేషన్ - వీటికి సంబంధించిన సమాచారమును మీరు ఉపయోగించుటకు ఎటువంటి సంకోచము లేకుండా నేను సమ్మతించుచున్నాను.

38. DLL వారు మీ యొక్క సమాచారమును, క్రెడిట్ నిరూపణలు, DLL యొక్క ఆర్థిక ఉత్పత్తులు మరియు సేవలను అందించడం మరియు మెరుగుపరచడంతో సహా DLL యొక్క ఒప్పందం నిర్వహణ మరియు ఒప్పందం యొక్క అమలు / అమలు, మోసం మరియు నగదు బదిలీని నివారించడం, నేరుగా మార్కెటింగ్ ద్వారా మరియు మార్కెట్ పరిశోధన నిర్వహించడం, DLL యొక్క వాణిజ్య సంబంధాన్ని మీతో నిర్వహించడం

మరియు విస్తరించడం వంటి వాటికే పరిమితం కాకుండా చట్ట ప్రకారంగా ఉపయోగించుకొనే అధికారం కలిగి ఉంటుంది. DLL లేదా దాని అధీకృత ఇతర సంస్థలు ఎలక్ట్రానిక్ మెయిల్ ద్వారా, టెలిఫోన్ ద్వారా, స్వల్ప సందేశ-సేవ (SMS), ఎలక్ట్రానిక్ పిక్చర్ లేదా టెక్స్ట సందేశాల ద్వారా లేదా టెలిఫోన్ ద్వారా ఋణగ్రహీతను సంప్రదించవచ్చు. DLL కూడా ఆర్థిక ఉత్పత్తులను సిండికేట్ చేయుటకు, కేటాయింపుకు మరియు ఇతర ఆర్థిక ఉత్పత్తుల రక్షణకు ఈ ఒప్పందాన్ని ఇతర ఆర్థిక కంపెనీలతో ఉపయోగిస్తుంది, లేదా నిధులు సేకరించడం కోసం ఈ సమాచారాన్ని ఉపయోగించవచ్చు.

39. ఈ ఒప్పందానికి సంబంధించి మీ చెల్లింపులు మరియు సాధారణ ప్రవర్తనకు సంబంధించిన బహిర్గతాలు, నివేదికలు, సమాచారం, స్థితి నవీకరణలు మరియు చెల్లింపులకు సంబంధించిన మార్పులను మా స్వంత అభీష్టానుసారం, ఏదైనా క్రెడిట్ బ్యూరో, రిపోర్టింగ్ ఏజెన్సీ, రెగ్యులేటర్, రెగ్యులేటరీ, జ్యుడీషియల్, క్వాసి-రెగ్యులేటరీ, క్వాసీ-జ్యుడిషియల్ లేదా ఇండస్ట్రీ బాడీకి మేము ఇవ్వగలందులకు మీరు నిర్వివాదంగా అంగీకరించి అనుమతిస్తున్నారు. ఇక్కడ పేర్కొన్న మా వెల్లడింపుల ఫలితంగా  కు సంభవించిన ప్రత్యక్ష లేదా పం క్ష, పరిణామ, హాని, నష్టం లేదా వ్యయం లేదా వ్యయం కోసం మాకు లేదా మేము బాధ్యత వహించమని మీరు అంగీకరిస్తున్నారు.

40. మీరు నాన్-లైఫ్ / జనరల్ మరియు / లేదా లైఫ్, ఆరోగ్యం మరియు / లేదా శ్రేయస్సు భీమా మరియు / లేదా భీమా ఉత్పత్తులకు సంబంధించిన వస్తువులను పొందుటకు, తీర్మానించుకుంటే మరియు / లేదా మేము సేకరించడం లేదా ఏర్పాటు చేయడం మాకు భీమా ఏజెన్సీ కమిషన్ ద్వారా ఆదాయం సంపాదించడం మరియు / లేదా మా బీమా ప్రిన్సిపల్ (లు) మరియు / లేదా ఇతర మధ్యవర్తుల లేదా వ్యక్తుల నుండి సహా ఏ ఫీజులు, అటువంటి భీమా కవర్ (లు) / పాలసీ (ies), అనుమతించబడటాన్ని లేదా వర్తించే చట్టంతో అనుగుణంగా ఉండడాన్ని మీరు స్వీకరిస్తున్నారు మరియు నిర్వివాదంగా అనుమతిస్తున్నారు.

41. కొంతమంది రుణదాతల ద్వారా చెల్లించబడుచున్న రుణాల రేట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రచురించిన బ్యాంకు రేట్ కంటే ఎక్కువగా ఉన్నట్లు మీరు అంగీకరిస్తున్నారు మరియు రుణదాత మొత్తం లేదా దానిలో భాగంగా ఫైనాన్సింగ్ ఖర్చులు, రుసుములు, ఛార్జీలు మరియు ఖర్చులు వడ్డీ రేటు సబ్సిడీ / అవకలన వడ్డీ, వాయిదాపడిన చెల్లింపు సౌకర్యం లేదా విక్రేత మరియు / లేదా మూడవ పక్షం అందించే సదుపాయాల నిమిత్తం అయే ఖర్చుల పరిహార రూపకమని అంగీకరిస్తున్నారు. అలాంటి ఏర్పాట్లు చేయబడుటకు అంగీకరిస్తున్నారు మరియు ఋణదాత మీకు వివరములు/ సూచన ఇవ్వకుండా ఉండగలందులకు, మీకు అటువంటి ఏర్పాట్లతో ఏ విధమైన ప్రమేయం ఉండదని మీ నిరభ్యంతరాన్ని మరియు స్పష్టమైన సమ్మతిని  తెలియ జేస్తున్నారు.

42. ఈ ఒప్పందంలో ఉన్న ప్రతి కమ్యూనికేషన్ ప్రతీసారీ ఫ్యాక్స్ ద్వారా లేదా పార్టీ అందించిన చిరునామాకు వ్రాతపూర్వకంగా చేయబడుతుంది. మీ నుండి ఏ సమాచారం అయినా మేము స్వీకరించేంత వరకు మార్చలేనిది మరియు ప్రభావవంతంగా ఉండదు.

43. ఈ ఒప్పందం యొక్క ఏదైనా నిబంధన చట్టవిరుద్ధత, అస్పష్టత, చట్టబద్ధత లేదా ఇతర అధికార పరిధిలో చట్టబద్ధత అమలు లేదా ఇతర నియమాల చట్టబద్ధత, ధృవీకరణ లేదా అమలు చేయడం వంటివి ప్రభావితం చేయవు.

44. పార్టీల మధ్య ఈ ఒప్పందం ప్రాథమిక ఆధారంకి ప్రధానంగా ఉంటుంది మరియు ఈ ఒప్పందంలోని మీ ఏజెంట్ లేదా ప్రతినిధి, ఏ యజమాని/ఉద్యోగి లేదా  ఏ భాగస్వామి, ఉద్యోగి, అధికారి, సిబ్బంది మధ్య  ఏ విధమైన సంబంధాన్ని ఏర్పరచదు.

45. ఈ ఒప్పందంలో ఒక పార్టీ కానటువంటి వ్యక్తికి ఈ ఒప్పందం యొక్క ఏదైనా నిబంధనను అమలు చేయడానికి ఒప్పందం ప్రకారం హక్కు లేదు.

46. ఈ ఒప్పందం మరియు ఇక్కడ సూచించిన ఏవైనా ఇతర పత్రాలు, ఈ అంశాలకు సంబంధించిన పార్టీల మధ్య ఉన్న మొత్తం ఒప్పందాన్ని కలిగి ఉంటాయి మరియు ఈ ఒప్పందాన్ని ముందటి ఏవైనా పూర్వ ఒప్పందాలు లేదా అవగాహనలతో పోల్చడానికి వీలు లేదు.

47. ఈ ఒప్పందం ప్రకారం ఏదైనా హక్కు లేదా పరిహారానికి సంబంధించి రుణదాత వైఫల్యం, మరియు చేయవలసినది చెయ్యడంలో ఎలాంటి ఆలస్యం సంభవించినా అవి వదులుకున్నట్లు పరిగణించ బడుతుంది. ఈ ఒప్పందంలో అందించిన హక్కులు మరియు నివారణలు సంచితమైనవి మరియు పరిహారాలను మినహాయించదు.

48. భాగస్వాములు వ్రాతపూర్వకంగా ఒప్పుకునేటట్లైతే  ఈ ఒప్పందంలో ఏ నియమాన్నైనా సవరించ వచ్చు లేదా జత పర్చవచ్చు మరియు ఏదైనా సంఘటన వలన, ఈ ఒప్పందం కింద డిఫాల్ట్ లేదా ఉల్లంఘన యొక్క సంభవనీయ సంఘటన ఏదైనా  జరిగినా లేదా దాని తరువాత సంభవించినా, ఋణదాత వ్రాతపూర్వకంగా అంగీకరించినప్పుడు మాత్రమే రద్దు చేయటం జరుగుతుంది. ఈ ఒప్పందం యొక్క ఏదైనా నిబంధన కింద రుణదాత యొక్క సమ్మతి ఏదైనా కూడా వ్రాతపూర్వకంగానే ఉండాలి.

49. ఈ ఒప్పందాన్ని రుణగ్రహీత సులభంగా తెలుసుకోవడానికి ఒకటి కంటే ఎక్కువ స్థానిక భాషల్లో ఋణదాత ప్రచురించవచ్చు. ఇంగ్లీష్ మరియు స్థానిక భాషల సంస్కరణల మధ్య వివాదం లేదా వ్యత్యాసం ఉన్నట్లయితే, పార్టీల మధ్య ఒప్పందమును వివరించడానికి న్యాయస్థానాలు మరియు పార్టీలు ఇంగ్లీష్ భాషా సంస్కరణమీదే ఆధార పడాలి. రుణగ్రహీత నుండి వ్రాతపూర్వక అభ్యర్ధన అందితే, రుణదాత  ఆంగ్ల సంస్కరణలో ఉన్న బైండింగ్ యొక్క ఒక నకలును అందించాలి.

50. ఈ ఒప్పందం భారతదేశం యొక్క చట్టాల పరిధిలో ఉంటుంది. ఈ ప్రస్తుతుల నుండి ఉత్పన్నమయ్యే భేదాభిప్రాయాలు మరియు / లేదా వాదనలు ఏ విధంగా అయినా లేదా తాకిన లేదా ఒకే విధంగా లేదా నిర్మాణం, అర్థం లేదా ప్రభావము లేదా పార్టీల యొక్క హక్కులు మరియు రుణాలకు సంబంధించినవి, ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ యాక్ట్, 1996 లోని నిబంధనలకు అనుగుణంగా, ఎప్పటికప్పుడు సవరించిన లేదా మధ్యవర్తిత్వ విచారణకు సంబంధించి అమలు చేయగల పార్లమెంటు యొక్క ఏ ఇతర లేదా తదుపరి చట్టం ప్రకారం పరిష్కరించబడతాయి. పార్టీల మధ్య విచారణలు మరియు పైన వివరించబడిన మధ్యవర్తిత్వ విచారణలు ఒక పూర్తిస్థాయి మధ్యవర్తికి అప్పచెప్పబడును మరియు ఋణదాత తన సంపూర్ణ విచక్షణ ప్రకారం మధ్యవర్తిని నియమించును. ఏకైక న్యాయాధికారిగా నామినేట్ / నియమించబడిన /వ్యవహరించే సందర్భంలో అతడికి ఒకవేళ మరణం, తిరస్కారం, నిర్లక్ష్యం, అసమర్థత సంభవించుట లేదా అశక్తుడైన పక్షంలో ఋణదాత తన పూర్తి అభీష్టానుసారం మరొక కొత్త వ్యక్తిని అతని బదులుగా నియమించవచ్చు. మధ్యవర్తిత్వ విచారణలు ఆంగ్ల భాషలో నిర్వహించబడతాయి. మధ్యవర్తి చే ఇవ్వబడిన తీర్పు అంతిమము మరియు సంబంధిత అన్ని పార్టీలకు అది బైండింగుగా వర్తిస్తుంది. మధ్యవర్తిత్వం నెరవేర్చుటకు అయిన ఖర్చు ఎవరు భరించాలో మధ్యవర్తుల పురస్కారంలో నిర్ణయించబడుతుంది. రుణదాత యొక్క ఏకైక అభీష్టానుసారం మధ్యవర్తిత్వ విచారణలు ఢిల్లీ / జాతీయ రాజధాని ప్రాంతం ముంబై లోనే జరుపబడును. ఈ ఒప్పందానికి సంబంధించి బయటపడగల ఏ వివాదాలనైనా పరిష్కరించడానికి ప్రత్యేక అధికారి పరిధిని కలిగి ఉంటారు మరియు ఆ కోర్టుల యొక్క అధికార పరిధికి రుణగ్రహీత కట్టుబడి ఉండాలి.

ఇందుకు సాక్ష్యంగా ఈ ఒప్పందం ఋణం తిరిగి చెల్లింపు షెడ్యూల్ తేదీలో నమోదు చేయబడింది

| **ఋణ గ్రహీత** | ***సంతకము (వేప్రాలు)*** |
|---|---|
| **ఋణ గ్రహీత పేరు**<br>చిరునామా:<br>సహ ఋణగ్రహీత పేరు:-<br>చిరునామా: | |

తేదీ: ____________, 20___

ఈ ఒడంబడికలోని విషయాలను రుణగ్రహీత మరియు అందరు సహ-రుణగ్రహీత (ల) లకు వారి స్థానిక భాషలో వారు ఒడంబడికలో సంతకం/వేలిముద్రలు చేసే ముందే నేను వివరించాను అని నిర్ధారణగా ప్రమాణము చేయుచున్నాను.

సంతకం (చేవ్రాలు):

పేరు:

పదవి:

ఉద్యోగి సంఖ్య:

## LOAN AND HYPOTHECATION AGREEMENT - AMENDMENT

1. This refers to the master Loan and Hypothecation Agreement dated ____________________ ("**Agreement**") entered into between De Lage Landen Financial Services India Private Limited ("**Lender**") and ________________________________________________________________________________________________ ("**Borrower**") (hereinafter collectively referred to as "**Parties**"). All terms defined in the Agreement have the same meaning in this Amendment ("**Amendment**").

2. Pursuant to the relevant enabling clause of the Agreement, the Parties hereby agree to the following amendment to the Agreement.

   i. References to fees, charges shall hereby be respectively replaced and superseded and new fees, charges hereby introduced as noted in the table below:

| **Sr. no** | **Fee / charge** | **Rate (applicable tax shall be payable over and above the below fee / charge)** |
|---|---|---|
| 1. | Processing fee | up to 2% of Facility amount |
| 2. | Doorstep payment collection fee | INR 250/- per doorstep visit for collecting any payment / repayment |
| 3. | Dishonour of payment instrument / instruction | INR 500/- per cheque dishonour and INR 75/- per instance of dishonour of ECS or ACH mandate |
| 4. | Issuing a Statement of Account (SOA) | INR 200/- per SOA |
| 5. | Issuing a balance confirmation statement | INR 100/- per instance from the second instance onwards |
| 6. | Per copy of Repayment Schedule | INR 250/- |
| 7. | Change in Repayment Date among alternatives made available by the Lender without any change in the Interest Rate or Loan term | INR 500/- per change |
| 8. | Issuing a prepayment quote | INR 100/- per prepayment quote |
| 9. | Prepayment fee | 4% of the Loan amount prepaid plus other costs, loss, expense or liability sustained or incurred by the Lender arising from the prepayment |
| 10. | No dues / No objection certificate / confirmation | INR 500/- per certificate / confirmation from the second instance onwards |
| 11. | Providing a copy of the Borrower's credit bureau report if available with the Lender | INR 100/- per copy provided |

   The Lender hereby reserves the right to levy new fees, charges, costs etc., and to revise existing fees and charges prospectively after publishing them on its webpage www.dllgroup.com/in.

3. This Amendment is governed by and shall be construed in accordance with Indian law.

4. It is agreed and declared that the provisions of the Agreement shall prevail save to the extent specifically amended or modified by this Amendment and it is expressly reiterated that the same shall, save to the extent as amended and modified, continue to operate in all respects.

(B-2, CB-2)

5. This Amendment shall form an integral part of the Agreement and shall be read along with the Agreement and all terms shall apply *mutatis mutandis* to this Amendment. All references in the Agreement to "this Agreement" shall include the reference to this Amendment wherever the context so requires. Further, references to the Agreement in any other documents shall include reference to the Agreement as amended by this Amendment.

IN WITNESS WHEREOF this Amendment has been entered into on ________________________.

| Borrower | Co-Borrower |
|---|---|
| Signature: ____________________________ | Signature: ____________________________ |
| Name: ________________________________ | Name: ________________________________ |

| Co-Borrower | Co-Borrower |
|---|---|
| Signature: ____________________________ | Signature: ____________________________ |
| Name: ________________________________ | Name: ________________________________ |

The Lender

For De Lage Landen Financial Services India Private Limited

Signature: ________________________

Name: ________________________

Title: ________________________

I hereby confirm that I have explained the contents of this Amendment verbally to the Borrower and all Co-Borrower(s) in their local language before they put their mark/thumbprint to signify that they have signed this Amendment.

Signature: ________________________

Name: ________________________

Title: ________________________

Employee Number: ________________________

(B-1, CB-1, FSO-1)